మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

బుధవారం | 17 | జూన్ | 2026 | పేజీలు : 10

# చెరువుల ఆక్రమణలపై సర్కార్ ఉక్కుపాదం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పార్వతీపురం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని చెరువులు, కుంటల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని, ఎంతటి వారైన వదిలేది లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. చెరువుల పరిరక్షణ పట్ల ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల రక్షణే ధ్యేయంగా నడుం బిగించిన సర్కార్, ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోందన్నారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో మంత్రి పాల్గొని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**పార్టీల ప్రసక్తి లేదు.. నిష్పక్షపాతంగా చర్యలు!**

ఈ సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చెరువుల్లో ఉన్న అన్ని రకాల ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు విషయంలో ఏ పార్టీ వారైనా సరే, ఎంతటి రాజకీయ రికమండేషన్లు ఉన్నా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెరువుల రక్షణకు అధికారులు కట్టుబడి ఉండాలని దిశానిర్దేశం చేశారు. చెరువుల ఆక్రమణల విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దని, రాజకీయాలకు అతీతంగా, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆక్రమణలన్నింటినీ పూర్తిగా తొలగించాలని తేల్చిచెప్పారు.

**వెనకడుగు వేసేదే లేదు..**

గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ప్రకృతి వనరులను ధ్వంసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనకాడదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహిళలను కించపరచడం వైసీపీ డి.ఎన్.ఎ.లోనే ఉంది



**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** వైసీపీ నాయకులకు మహిళల పట్ల కించిత్ గౌరవం భావం కూడా లేదు. సభ్యసమాజం తలదించుకునేలా నిత్యం అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారి వారిని అణగదొక్కాలని, కించపరచాలని చూస్తున్నారు. మహిళలను అవమానాలకు గురి చేయడం వైసీపీ డి.ఎన్.ఎ.లోనే ఉంది. సరిగ్గా మూడేళ్ల క్రితం (2023 జూన్ 16) బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన గౌడ కులానికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్, ఆకతాయిల వేధింపుల నుంచి సోదరిని రక్షించుకునే క్రమంలో ప్రాణం పోగొట్టుకున్నాడు. ఒక వైసీపీ నేత మరో ముగ్గురితో కలిసి పెట్రోల్ పోసి ఆ బాలుడిని ఘోరంగా చంపేశారు. హత్య చేసిన నిందితులు బెయిల్ పై బయటకు వచ్చి రోడ్లపై దర్జాగా తిరుగుతున్నారు. శాంతిభద్రతల వైఫల్యానికి.. మహిళల అభద్రతకు ఈ సంఘటన ప్రత్యక్ష సాక్షి. తన దగ్గర పనిచేసే డ్రైవర్ ను ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేశారు. సొంత చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని చంపిన వారికి కొమ్ము కాస్తూ హత్య కేసు జగన్ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. చెల్లిని కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అంటూ కపట ప్రేమ కురిపిస్తూ అయిదేళ్ల పాటు వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన దౌర్జన్య చరిత్ర జగన్మోహన్ రెడ్డి గారిది. కూటమి హయాంలో ఇలాంటి హేయమైన సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. హోం మంత్రి అనితను టార్గెట్ చేస్తూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ దిగజారుడు వ్యాఖ్యలు యావత్ మహిళా జాతిని అవమాన పరిచాయి. అమర్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు..కల్పనపై కొండపైన క్షేత్రస్థాయి పరిశీలన



**సింహాచలం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు మంగళవారం సాయంత్రం కొండపైన భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ (ఐ/సి) రామరాజుతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలు, ముఖ్యంగా క్యూ లైన్‌లో భక్తులకు అందుతున్న సేవలను సమీక్షించారు. సాయంకాల వేళల్లో

## యోగా వేడుకలకు అందరూ ఆహ్వానితులే : జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్టణం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఈ నెల 21ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు విశాఖపట్టణం ఆర్కేబీచ్ వేదికగా జరిగే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ విజ్ఞప్తి చేశారు. మీడియా ప్రతినిధులు, జిల్లాలో ఉండే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రక్షణ దళాల్లో సేవలందించే ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పోర్టు, రైల్వే, పోస్టల్ విభాగాల్లో పని చేసే ఉద్యోగులు, విద్యా సంస్థల

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు..కల్పనపై కొండపైన క్షేత్రస్థాయి పరిశీలన

**ఒకటి తరువాయి** భక్తులకు తాగునీటి సరఫరా సక్రమంగా అందుతున్నదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన ఈవో, క్యూ లైన్‌లో నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి, భవిష్యత్తులో శాశ్వత పరిష్కారంగా మరింత మెరుగైన వాటర్ సప్లై వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. అలాగే క్యూ లైన్‌లో నిర్వహణ పనులు, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, వాష్‌రూమ్‌ల నిర్వహణ తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు సౌకర్యవంతమైన దర్శనానుభూతిని పొందే విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణపై నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ సందర్భంగా ఈవో తెలిపారు.

## యోగా వేడుకలకు అందరూ ఆహ్వానితులే : జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్ కిశోర్

**ఒకటి తరువాయి** నిర్వాహకులు, బోధకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, యోగా నిపుణులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, విద్యార్థులు తదితర అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ మంగళవారం ప్రత్యేక ప్రకటన ద్వారా ఆయన ఆహ్వానం తెలిపారు.

## ద్రోణి ప్రభావంతో వర్షాలు

**అమరావతి , జూన్ 16 ( మనం న్యూస్ ) :** తూర్పు విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో బుధవారం కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# పట్టుకున్నారు విడిచిపెట్టారు...!!

**- అసలు ఎందుకు పట్టుకొన్నారు!??**

**- ఫైన్ వేశారా హెచ్చరించి విడిచి పెట్టారా!???**



**అనకాపల్లి / చీడికాడ , జూన్ 16 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో మంగళవారం అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఇటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను చీడికాడ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇంతవరకు బాగానే ఉంది. అనంతరం ట్రాక్టర్లను విడిచి పెట్టేసారు. అసలు ఎందుకు అదుపులోకి తీసుకున్నారు, మరల ఎందుకు విడిచిపెట్టారు అన్నది అంత చికెను ప్రశ్నగా మారింది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుకుండా ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబి లు పెట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి జెసిబి ఆపరేటర్లు జేబులో నింపుకుంటున్నప్పటికీ పట్టించుకోని పోలీసులు కానీ రెవెన్యూ యంత్రాంగం సైతం ఉన్నట్టుండి వాహనాలను అదుపులోకి తీసుకొని మళ్ల విడిచిపెట్ట డం వెనక ఆంతర్యం అందుచికడం లేదు. మంగళవారం సాయంత్రం విలేకరుల పోలీస్ స్టేషన్ ఎదురు గుండా వెళుతుండగా రెండు మట్టితో ఉన్న ట్రాక్టర్లు ఒక కాళీ ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ ఎదుట పోలీసుల అదుపులో ఉన్నట్లు కనిపించాయి. అయితే ఈ సంఘటనను కొంతమంది విలేకరులు ఫోటోలు సైతం తీసుకున్నారు. ఈలోపు మట్టిని తరలిస్తున్న వ్యక్తులను విలేకరులు ప్రశ్నించగా ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తి జీవితాలలో భూమి కొనుగోలు చేశారని ఆ భూమిలో చేపల చెరువు తీస్తున్నారని ఆ మట్టిని తరలించి ఇళ్ల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని చెప్పడం గమనార్హం. చేపల చెరువు తీయాలన్నా ఇల్లు నిర్మించాలన్న ఆ భూములకు రెవెన్యూ అనుమతులు కావాల్సి ఉంది. కానీ అనుమతులు లేకుండా చేపల చెరువు తీసుకున్న రెవెన్యూ యంత్రాంగం సైతం స్పందించకపోవడంలో ఆంతర్యం చిక్కడం లేదు. అయితే ఈ మట్టిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న ఎవరినైనా ఫిర్యాదు చేస్తే తప్ప స్పందించని పోలీసులు అధికారులు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ ఎదుట కొంతసేపు నిలిపివేశారు. అంతవరకు బాగానే ఉంది మరి పోలీసులకు ఫోన్లు వచ్చాయా లేక రాజకీయ నాయకులు ఒత్తిడి పెరిగిందా అన్నది తెలియదు కానీ అనుకో కుండానే కొంతసేపు స్టేషన్ ముందు ఉన్న ట్రాక్టర్లు అనంతరం మాయమైపోయాయి. దీన్నిబట్టి చూస్తుంటే ఫిర్యాదు చేసిన స్పందించని పోలీసులు ఎవరి ఒత్తిడితో వాహనాలను అదుపులోకి తీసుకున్నారు ఎవరి ఒత్తిడితో విడిచిపెట్టారు అన్నది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. మండలంలో చోటామోటా నేతల సహాయ సహకారాలతో అక్రమార్కులు మట్టిని తరలించి దర్జాగా విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నా విషయం విధితమే. ఈ సంఘటనపై పలువురు పలు విధాలుగా విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వ నేతల సహకారంతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని దానికి పోలీసులు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు బహటంగా వినిపిస్తున్నాయి.


# బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం : ప్రసాదరావు పట్నాయక్

**ఆనందపురం , జూన్ 16 ( మనం న్యూస్ ):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్ భాగంగా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామంలో బి ఎల్ ఓ లు శ్యామల, సుధాకర్, సరోజ మరియు బిజెపి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,కూటమి నాయకులు వడాల అప్పల నాయుడు కశీచరావు శ్రీనివాసరావు,గొలగాని గోవింద ఆధ్వర్యంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ జరిగింది. 82,83 బూత్ బి.ఎల్.ఎ.లు మాద బత్తుల బుజ్జి,బోర శ్రీను,తాటిశెట్టి రమేష్,లండ సాయి ఇంటింటికీ వెళ్లి ఈఎఫ్ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంతబాధ్యతాయుతంగా,కీలకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ప్రతి ఒక్కరి ఓటు భద్రంగా ఉండేలా



చూడాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపై ఉందన్నారు.ఇందుకోసం ఏజెంట్లు అనుసరించాల్సిన ముఖ్యమైన కార్యాచరణను ప్రసాదరావు పట్నాయక్ వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరితో కొత్తగా ఓటు హక్కు నమోదు చేయించాలి.ఇప్పటికే ఓటు హక్కు ఉన్నవారు,గత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో తమ వివరాలను బూత్ లెవెల్ అధికారులకు తెలియజేసి ఓటును కాపాడుకునేలా సహాయపడాలన్నారు.బూత్ లెవెల్ అధికారితో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు లేదా అనర్హుల ఓట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.బిజెపి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బాధ్యత తీసుకోవాలని పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ స్పష్టం చేశారు.

# గుడిలోవ దేవస్థాన ఆస్తులకు బహిరంగ వేలం...!!




**ఆనందపురం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం గుడిలోవలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానానికి చెందిన కల్యాణ మండపం, దానికి ఆనుకుని ఉన్న భూమి, అలాగే వివిధ సర్వే నంబర్లలో ఉన్న దేవాదాయ భూములను మూడు సంవత్సరాల కాలపరిమితికి లీజుకు ఇవ్వడానికి సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) తెలిపారు. ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఆనందపురం గ్రామంలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్నతాధికారుల సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో ఎంపికైన లీజుదారులకు భూములు, కల్యాణ మండపం 2026 సెప్టెంబర్ 1 నుంచి 2029 ఆగస్టు 31 వరకు మూడు సంవత్సరాల కాలానికి లీజుకు ఇవ్వబడతాయని తెలిపారు. కల్యాణ మండపం వేలంలో పాల్గొనేవారు రూ.20 వేల ధరావత్తు (ఈఎండీ)ను, భూముల వేలంలో పాల్గొనేవారు షెడ్యూల్ ప్రకారం నిర్ణయించిన ధరావత్తు మొత్తాన్ని కార్యనిర్వహణాధికారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేలంలో హిందువులు మాత్రమే పాల్గొనడానికి అర్హులని, దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు లేదా వివాదాల్లో ఉన్నవారు అనర్హులని స్పష్టం చేశారు. లీజుదారులు దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం రెండో, మూడో సంవత్సరాలకు 10 శాతం పెంపుదలతో లీజు రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కల్యాణ మండపాన్ని కేవలం శుభకార్యాలకు మాత్రమే వినియోగించాలనీ, అశుభ కార్యక్రమాలు, అన్యమత ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. అలాగే మద్యం సేవనం, బాణసంచా కాల్చడం, రికార్డింగ్ డ్యాన్సులు, డీజే కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. లీజుకు తీసుకున్న భూములు లేదా కల్యాణ మండపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సబ్ లీజుకు ఇవ్వకూడదని హెచ్చరించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనల కోసం గుడిలోవలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని ఈఓ కోరారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఉత్తర్వులు విడుదల

**- కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఈవోలకు ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు ప్రతినిధులు**

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ప్రతి ఏటా మాదిరిగానే 2026-27 విద్యాసంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అభిశక్త్ కిషోర్ కు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. వి జెఆర్ ఎస్ లో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు అభ్యర్థన మేరకు ఈ ఉత్తర్వులు విడుదల చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిశక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరి , డీఈవో ప్రేమ్ కుమార్ లకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్ర రావు, ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె రాము, కె.చంద్రమోహన్, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూ డబ్ల్యూజే గాజువాక అధ్యక్షుడు కె.పరశురాం, టీజేఎఫ్ అధ్యక్షుడు ఈశ్వర్ చౌదరి, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ఎం. కీర్తన్, ఐడిజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టీ. నానాజీ, ఏపీఎంఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విధాల జిల్లా అధికారులు అందిస్తున్న



Proceedings of the District Collector & Magistrate, Visakhapatnam.
Present: Sri. M.Abhishikth Kishore,I.A.S

Rc.No.919/A6/2025, Dated.16.06.2026.

Sub:- School Education-Visakhapatnam District- Education to the children of Accredited Journalists - Representation of various Journalists Unions of Visakhapatnam Dist. Provide 50% fees concession in Private Schools Instructions to the management of Recognized Private Un-Aided Institutions issued - Regarding.

Ref: - Representation received from various Journalists Unions of Visakhapatnam Unit.

** ** **

All the Correspondents of Recognized Private Un-Aided schools are informed that, the Journalists Unions have submitted their representation duly stating that, various journalists working in Print and Electronic media come under BPL category and they are facing hardship in paying fees in Private Schools and have requested to issue necessary instructions to all the private schools to provide 50% fees concession.

In this connection, all the Correspondents of Recognized Private Un-Aided schools in the district are requested to provide 50% fees concession to the Children of Accredited Journalists who have been classified as BPL on humanitarian grounds.

All the Deputy Educational Officers and Mandal Educational Officers in the district are instructed to take necessary action in the matter.

Collector & District Magistrate
Visakhapatnam District.

To
All the Correspondents & Headmasters of all Recognized Private Un-Aided Schools through the DyEOs & MEOs concerned.
Copy to all the MEOs concerned for taking necessary action.
Copy to the Deputy Educational Officer, Visakhapatnam for taking necessary action.
Copy to the Present of Journalists Unions of Visakhapatnam District.
Copy to the District Educational Officer, Visakhapatnam.

సహకారంతో జర్నలిస్టులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని సందర్భంగా కొనియాడారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ (డబ్ల్యూ జేహెచ్ఎస్)కు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు చెల్లించవలసిన ప్రీమియంకు సిఎస్ఆర్ నిధులు త్వరితగతిన విడుదల చేయబోతున్న సందర్భంగా అధికారులకు శుభాభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల అధికారులు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను ఎప్పటికీ మరిచిపోలేమని వారన్నారు.

# అనారోగ్యంతో ఉన్న స్కూల్ చైర్మన్‌కు ఆర్థిక సాయం



**దేవరపల్లి , జూన్ 16 ( మనం న్యూస్ ) :** తామరబ్బ గిరిజన పంచాయతీ పరిధిలోని ఎంపియూపి స్కూల్ చైర్మన్ దెబరి రాజబాబు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల నాయకులు ఆయనను పరామర్శించి మానవత్వం చాటుకున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న ఎంపియూపి స్కూల్ చైర్మన్ దెబరి రాజబాబుని మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మొసలి పైడిరాజు పరామర్శించారు. పైడిరాజు తన సొంత నిధుల నుంచి పండ్లు, గుడ్లు మరియు రూ. 1000/- నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన రాజబాబుని ఇలా చూడడం బాధాకరమని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొర్రా దేముడబ్బాయి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కడారి శ్రీను, తామరబ్బ టీడీపీ ప్రధాన కార్యదర్శి కోసూరి ఈశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కష్టకాలంలో నాయకులు అండగా నిలవడంపై గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం తామరబ్బ గ్రామంలోని చైర్మన్ స్వగృహం వద్ద జరిగింది.

# డయేరియా వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం



**గొలుగొండ , జూన్ 16 ( మనం న్యూస్ ) :** గొలుగొండ అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ జులై నెలాఖరు వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో డయేరియా వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వ్యాధి బారిన పడిన పిల్లల్లో కనిపించే లక్షణాలను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిపాలు తాగకపోవడం, తరచూ పల్చని మలవిసర్జన వలన తీవ్రమైన నిర్జలీకరణం, మలంలో రక్తం కనిపించడం, జ్వరం లేదా శరీరం చల్లగా అనిపించడం వేగంగా శ్వాస తీసుకోకపోవడం, అరిచేతులు అరి కాళ్లు పసుపు పచ్చగా మారడం, ఫిట్స్ రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో ని వైద్యుని సంప్రదించాలని సూచించారు. అలాగే పిల్లలకు సురక్షితమైన తాగునీరు అందించడమే, తల్లిపాలను నిరం తరము ఇవ్వడం, ఓఆర్ఎస్ ద్రావణం వినియోగించడం ద్వారా అతి సార వ్యాధిని నివారించ వచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాయుడు ఏఎన్ఎం లో ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# శ్రీ యశోద కృష్ణ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**భీమునిపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** టి. నగర పాలెం పంచాయతీ లో శ్రీ యశోద కృష్ణ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. తాళ్లవలస పశువైద్యాధికారి లక్ష్మణరావు ఎన్నికల అధికారి గా, అసిస్టెంట్ సచివాలయం వెటర్నరీ డాక్టర్ ఉప్పాడ శివ సమక్షములో ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సొసైటీ ఎన్నికలకు 30 మంది సభ్యులు హాజరు కాగా సంఘం అధ్యక్షులు గా పల్లా పోతురాజు, ఉపాధ్యక్షులు గా పల్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా పూసర్ల రామారావు యాదవ్, కోశాధికారి గా పళ్ళ రమణ, డైరెక్టర్ గా మొల్లి అప్పలరాజు, పళ్ళ అప్పలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.నగర పాలెం గొర్రెలు, మేకల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ముస్సోరిలో విశాఖ యువత మృతి

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఉత్తరాఖండ్ లో విశాఖకు చెందిన టెకీ గాయత్రి మృతి చెందారు. భర్త శ్రీచరణ్ కలిసి ముస్సోరికి వెళ్లిన ఆమె.. అక్కడ ఓ హోటల్లో మరణించారు. అయితే ఈ సంఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. విశాఖపట్నంలోని చిన్న ముసిడి వాడకు చెందిన గాయత్రి కి గతేడాది నవంబర్లో శ్రీచరణ్ తో వివాహమైంది. వీరిద్దరూ గురుగావ్ లో సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. గాయత్రి మృతి విషయం తెలియడంతో ముస్సోరికి కుటుంబసభ్యులు బయలుదేరి వెళ్లారు.



# దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం చూపిన ప్రధానోపాధ్యాయుడు..!??


**- చెవిటి మూగ బాలికకు విద్య ఎలా చెబుతాం వెటకారంగా సమాధానం.!**

**- ఏ టి డబ్ల్యూ కాదు కదా జిల్లా కలెక్టర్ చెప్పినా నేను జాయిన్ చేసుకో.. హెచ్ ఎం!!!???**



**ముంచంగి పుట్టు , జూన్ 16 ( మనం న్యూస్ ) :** దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ప్రభుత్వం న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేస్తున్న మూర్ఖత్వంతో నిర్లక్ష్యంతో కొంతమంది దివ్యాంగుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అంత చిక్కడం లేదు. బాధ్యత గల ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఒక దివ్యంగా బాలికకు పాఠశాలలో చేర్చుకోకుండా వెటకారకంగా మాట్లాడడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆమెను జాయిన్ చేసుకుంటే ఏ విధంగా విద్య బోధిస్తాము తనకు విద్య అవసరమా మూగదానికి ఎందుకు చదువు అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్ట మండలంలో చోటుచేసుకుంది. ఏ టి డబ్ల్యూ ఆదేశాలతో పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని పాఠశాలలో చేర్చుకోకుండా వెనుకకు పంపించిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతంలో పలువురు మండిపడుతున్నారు. అల్లూరీ సీతారామరాజు జిల్లా ముంచింగుటు మండలంలోని జోలాపుట్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిరిగం. గున్నయ్య పై చర్య తీసుకోవాలనీ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కొర్రా త్రినాధ్ డిమాండ్ చేశారు,మాటలు రానీ మూగ,వినిపించని చెవిటి దానికి నా పాఠశాలలో జాయినింగ్ కు అవకాశం లేదని, ఏ టి డబ్ల్యూ ఓ కాదు కదా కలెక్టర్ చెప్పిన నేను చేర్చుకోను. ఎవరు ఏమి పీ.... తారో చూస్తాను అంటూ అసభ్యకర పదజాలలతో దూషించడమే కాకుండా ఎంత బతిమిలాడినా సస్య మీరా అనడంపై సర్వత్రా విమర్శలు విలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొర్రా త్రినాధ్,విద్యార్ది స్వాతి తండ్రి కొర్రా లైకోన్ మాట్లాడుతూ సోమవారం జోలాపుట్ పాఠశాలలో ఆరవ తరగతికి జాయినింగ్ నిమిత్తం తీసుకెళ్లారు,మాటలు రానీ మూగ దానికి జాయినింగ్ చేయాలని అడిగే వారికి బుద్ధి ఉండాలని,ఒకవేళ జాయినింగ్ చేసిన ప్రయోజనం లేదని ఎటకారంగా మాట్లాడారని తెలిపారు,చేసేది లేక తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు, మంగళవారం జాయినింగ్ విషయం పై పాడేరు ఏ టి డబ్ల్యూ ఓ స్వర్ణ లత కి ఫోన్ ద్వారా సంప్రదించగాఎందుకు జాయినింగ్ చెయ్యరు,తప్పకుండా జాయినింగ్ చేస్తారు,అలాంటి వారికే ముందు ప్రాధాన్యత ఉండాలని మీరు ఇపుడే వెళ్ళాలని చెప్పారు,అక్కడే ఉన్న మా వారు కలిసిన ఎటుకారంగ మాట్లాడారు,ఈ విషయం పై ప్రధాన ఉపాధ్యాయులు సిరిగం.గున్నయ్య కి ఫోన్ ద్వారా కొర్రా త్రినాధ్ సంప్రదిస్తే కొర్రా స్వాతికి జాయినింగ్ చెయ్యమండి అన్నారు,ఎడిడబ్ల్యు మాట్లాడారు కదా అని అడిగితే ఏటిడబ్ల్యు కాదు కదా కలెక్టర్ చెప్పిన జాయినింగ్ చేసేది లేదు, మాటలు రాని మూగదానికి వినిపించని చెవిటి దానికి జాయినింగ్ చేసిన మాత్రాన ప్రయోజనం ఏమిటని దురుసుగా ఎగతాళిగా మాట్లాడి కించపరచారు, పేద పివిటిజి విద్యార్థి స్వాతికి జాయినింగ్ చేయలేదు సరి కదా?మానసికంగా కించపరిచి ద్వవసించిన గున్నయ్య పై జిల్లా కలెక్టర్ కి,పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తామని తెలిపారు,

# అమర్నాథ్ సారీ చెప్పక పోతే ఇంటిని ముట్టడిస్తాం




**భీమునిపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** మహిళలను కించపరిచే విధంగా హోమ్ మంత్రి అనిత పై అవమానకరంగా మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ సారీ చెప్పకపోతే తెలుగు మహిళలు ఆయన గృహం ముట్టడిస్తామని భీమిలి నియోజకవర్గం తెలుగు మహిళ ప్రెసిడెంట్ బోయి రమాదేవి హెచ్చరించారు. మంగళవారం భీమిలి పార్టీ కార్యాలయం ఆవరణలో గుడివాడ అమర్నాథ్ చిత్ర పటానికి తెలుగు మహిళలు కోడి గుడ్డుతో కొట్టి వ్యతిరేకత ప్రదర్శించారు. అనంతరం భీమిలి పోలీసు స్టేషన్లో గుడివాడ అమర్నాథ్ పై ఎస్.సీ ఎస్.టి కేసు నమోద్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బోయి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రానికి హోంమంత్రిగా చేస్తున్న మహిళ పై వేషధారణ ను కించపరచడం మహిళలు పట్ల వారికి ఉన్న గౌరవం ఎలాంటిది వ్యక్తమైందన్నారు. మహిళలను అవమానం చేసిన వైఎస్సార్ పార్టీ కి వచ్చే ఎన్నికలలో పుట్టగతులు ఉండవన్నారు. తెలుగు దేశం పార్టీలో మహిళలకు క్రమశిషణ తో ఉంటారని మహిళను గౌరవించే రాష్ట్ర హోమ్ మంత్రి గా చేశారన్నారు. దళిత జాతికి చెందిన మహిళను నోటికొచ్చినట్లు మాట్లాడటం పోలీసులు అమర్నాథ్ పై కేసు నమోద్ చేయాలన్నారు. పార్లమెంట్ పరిధి మహిళా అధికార ప్రతినిధి సతీపతి మంగదేవి మాట్లాడుతూ జిల్లాలో అమర్నాథ్ మతి లేని నాయకుడుగా గుర్తింపు పొందారన్నారు. నోటికి ఏదివస్తే అదే మాట్లాడే అమర్నాథ్ కు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమం లో 3 వ వార్డు ప్రెసిడెంట్ పూకిల్ల లక్ష్మి కుమారి, 5వార్డు బూస అరుణ, జ్యోతి, 8వార్డు గోడపాటి మినవతి, 8వార్డు కార్యదర్శి లంబాడా సంతోష్ పెంటకోట బెంబేలు పాల్గొన్నారు.

## ఓటర్లు వివరాలను సరి చూసుకోవాలి : ఎమ్మార్వో శ్రీను బాబు



**ఆనందపురం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకోవడం తప్పనిసరి అని ఆనందపురం మండల తహసీల్దార్ శ్రీనుబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం గ్రామ పంచాయతీ పరిధిలో బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో నమోదైన పేరు, చిరునామా, పుట్టిన తేదీ తదితర వివరాలను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వెంటనే సవరించుకోవాలని, కొత్తగా అర్హత పొందిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరి ఓటు ఎంతో కీలకమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎంపీటీసీ-1 కొట్యాడ రమాదేవి, రెడ్డిబాబు,సత్యమూర్తి,ఎన్నికల ఆపరేటర్ రామకృష్ణ, బీఎల్‌వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిరావుకు ఘన సన్మానం..!!



**ఆనందపురం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ గౌరవ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు విజయనగరం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ (ఎంసీ) సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సత్కరించారు.

విజయనగరం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ కంది వెంకటరమణ చేతుల మీదుగా తిరుపతిరావును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో తిరుపతిరావు చేస్తున్న సేవలను కొనియాడారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరింత సేవ అందించే అవకాశం కలగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ గౌరవ సలహాదారు కోన ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మక్కువ రమణ, ఈసీ సభ్యుడు ఆదినారాయణ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జి. భవాని తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి వామపక్షాలు శవరాజకీయాలు మానుకోవాలి : టిఎన్టియుసి

**విశాఖపట్నం / గాజువాక , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఉక్కు కర్మాగారం ఎస్ఎంఎస్ 1లో ప్రమాదం జరిగి పదిమంది మృతి చెందిన సంఘటనపై వామపక్షాలు వైసిపి ఒకటై శవ రాజకీయం చేస్తుందని టిఎన్టియుసి నాయకులు నమ్మి సింహాద్రి అన్నారు.ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో విజయనగరంలో ఉన్నటువంటి ఇసుక మైనింగ్ ని స్టీల్ ప్లాంట్ కేటాయించక పోవడం దురదృష్టకరం అని ఇటువంటి నేతలు ఇప్పుడు శవరాజకం చేస్తున్నారని టిఎన్టియుసి నాయకులు నమ్మి సింహాద్రి మండిపడ్డారు.ఉక్కు కర్మాగారం కోసం కూటమి ప్రభుత్వం పదిహేను వేల కోట్లను కేటాయించడంతో కర్మా గారంలో వామపక్ష కార్మిక సంఘం నేతలకు మింగుడు పడడం లేదని ఎద్దేవా చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు కొవ్వొత్తుల జంక్షన్ వద్ద టిఎన్టియుసి నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నేతల నమ్మి సింహాద్రి, పల్లా పెంటారావు, నరేంద్ర, బంధం అప్పలరాజు పాల్గొన్నారు.

# టిడిపి మహిళా నేతల వినూత్న నిరసన



**అనకాపల్లి / పాయసరావుపేట , జూన్ 16 ( మనం న్యూస్ ) :** పాయకరావుపేట నియోజకవర్గంలో టీడీపీ మహిళా నేతలు మంగళవారం వినూత్న నిరసన చేపట్టారు.ఎస్ రాయవరం మండలం, కోనవానిపాలెం గ్రామంలో మహిళల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.హోంమంత్రి అనితపై వైసీపీ నేత గుడివాడ అమరనాథ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ,అమరనాథ్ ఫ్లెక్సీని కోడిగుడ్లతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు.అమర్నాథ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి.అమరనాథ్ ఫ్లెక్సీని చెప్పులతో మహిళలు కొట్టారు.మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదను, హోం మంత్రి అనితకు, గుడివాడ అమర్నాథ్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి.. టీడీపీ మహిళలు డిమాండ్ చేశారు.



# రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల భూ తగాదాలు, పోలీస్ కేసులు..!?

## మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు , జూన్ 16 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గల కుమ్మరిపుట్టు గ్రామంలోకుటుంబ సభ్యుల మధ్య భూ తగాదాలు నెలకొందని ఈ విషయమై టీడీపి డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గతంలో భూములు సరిగ్గా వాటా చేయకపోవడం వల్ల భూ తాగదాలు అధికంగా జరుగుతుందనీ అయితే నాల్గురు అన్నదమ్ములకు పంచావాల్సిన భూమి ఇద్దరన్నదమ్ముల పేరు మీద పట్టా అవడం వల్ల గొడవలు జరుగుతుందనీ కానీ అయితే మధుసూదన్ కు చెందిన భూమి మధుసూదన్ కు పుట్టిన నాల్గురు కుమారులైన గురు,సుత్తే లోలిత్ దొన్ను లైన నాలుగురు అన్నదమ్ములకు పంచావాల్సి ఉందని ఈ విషయమై గురు లోలిత్ కుమారుల వల్ల గ్రామంలో గొడవలు జరుగుతుందని ఇరు వర్గాలు ఘర్షణ వల్ల గ్రామంలో ప్రజలు మనశాంతిగా ఉ ండలేకపోతున్నారని గొడవ పడిన ప్రతి సారి పోలీసులు



రావటంలో గ్రామంలో ప్రజలు భయ భ్రంతులకు గురవుతున్నారని గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొల్పి ప్రజలకు భయభ్రంతులు కలిపిస్తే వారిపైన పోలీస్ కేసు భానాయిస్తానని బాతగాదాదారులను గ్రామ పెద్దల సమక్షంలో హెచ్చరించారు ఈ విషయమై వారి వారి భూములను స్వయంగా పరిశీలించి త్వరలో పరోష్కరా మార్గం చూపుతామని టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ మధు, టీడీపీ గ్రామ అధ్యక్షులు చవిటియ గోపాలం,టీడీపీ నాయకులు కార్తీక్ త్రినాధ్ నగేష్, తిరుపతి పాల్గొన్నారు

# మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షిస్తున్న ఏపీవో సూర్య మణి

**గొలుగొండ , జూన్ 16 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలంలో సాలిక మల్లవరంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షిస్తున్న ఏపీవో సూర్య మణి, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,ఆదేశాలతో రైతులు రాబోయే రోజుల్లో పండ్ల తోట ద్వారా రైతులు పెంచుకోవడం ద్వారా మెరుగైన ఆదాయాన్ని పెంచుకోవాలని ఆమె రైతులకు శ్రామికులకు సూచించారు. పండ్ల తోటలు వేయడం వల్ల ఆ రైతు కుటుంబాలకు మరి ఎంతో మేలు ఉంటుందని ఆమె తెలిపారు. రైతు ఒక సంవత్సరం మొక్కలు వేసుకున్న తర్వాత రైతుకి



మూడు సంవత్సరాలు తన పంట చూసుకుంటూ మొక్కను పెంచుకోవడం వల్ల ఆ కుటుంబానికి ఆదాయం ఎంతగానో ఉంటుందన్నారు అలాగే పామ్ ఆయిల్ కూడా ఒక రైతుకి రెండున్నర ఎకరంలో సాగుకి వేసుకోవచ్చని ఆమె తెలిపారు. జాబ్ కార్డు లో ఉన్న వ్యక్తులకు ఆ సంవత్సరం మొత్తం తన మొక్కల్లో పనిచేసుకోవడం వల్ల ఆ డబ్బు కూడా తనకే వస్తదని ఆమె తెలిపారు. అలాగే పండ్ల తోటలు వేసుకోవడం వల్ల ఎరువులకు ఇతరత సామాగ్రిలకు కూడా బిల్లు ద్వారా ప్రభుత్వం ఆ డబ్బు చెల్లిస్తుందని ఆమె తెలిపారు జూలై నెల నుంచి జాబ్ కార్డు స్థానంలో స్మార్ట్ కార్డుగా ఉ పాధి శ్రామికులకు కార్డు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్పి పి .భూదేవి, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, కన్వీనర్ ఇంద శ్రీను ,మెట్ల ఉపాధి శ్రామికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో తన రెండో స్టోర్ ని ప్రారంభించిన ఏఐ-ఛా




**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ఇండోనేషియాకు చెందిన టీ మరియు ప్రీమియం ఐస్ క్రీమ్ బ్రాండ్ అయిన ఏఐ–ఛా విశాఖ ఎంవిపి కాలనీలో తన స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన తన ఫ్రూట్ టీలు, బోబా పానీయాలు, ప్రీమియం ఐస్ క్రీమ్‌లు మరియు డెజర్ట్‌ల శ్రేణిని నగరానికి తీసుకువస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 40 దేశాలలో మరియు 2,500కు పైగా స్టోర్లలో తన ఉనికిని కలిగి ఉన్న ఏఐ–ఛా విశాఖపట్నంలోని వినియోగదారులకు తన ప్రత్యేకమైన వినూత్న రుచులు, విస్తృతమైన అనుకూలీకరణ మరియు సరసమైన ధరల ఆనందాన్ని పరిచయం చేస్తూ తన అంతర్జాతీయ వృద్ధి ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రీమియం పానీయాలు మరియు డెజర్ట్ లను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతో, ఏఐ–ఛా తన వినూత్న రుచులు, విస్తృతమైన అనుకూలీకరణ మరియు సరసమైన ధరల కలయిక ద్వారా ప్రపంచ మార్కెట్లలో విశ్వసనీయమైన అభిమానులను సంపాదించుకుంది. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులలో ప్రాచుర్యం పొందిన వనిల్లా ఐ–క్రీమ్, ఐ–స్క్వాష్ లెమనేడ్, ఐ–మిల్క్ టీ బ్రౌన్ షుగర్ పెర్ల్ మరియు సుండ్–ఐ బోబా వంటి బ్రాండ్ యొక్క అభిమాన ఉత్పత్తులను వినియోగదారులు ఆస్వాదించవచ్చు. ఈ సిగ్నేచర్ ఉత్పత్తులకు తోడుగా, ఫ్రూట్ టీలు, మిల్క్ టీలు, బోబా పానీయాలు, ఐస్ క్రీములు, సండేలు, కాఫీలు మరియు వేడి పానీయాలతో కూడిన విస్తృతమైన మెనూ అందుబాటులో ఉంది. ఇది జెన్ జెడ్ వినియోగదారుల నుండి కుటుంబాలు మరియు ఉద్యోగ నిపుణుల వరకు ప్రతిఒక్కరికీ ఏదో ఒకదాన్ని అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి లీ తెలిపారు.

## గూగుల్ డేటా సెంటర్‌పై దుష్ప్రచారం

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖలో ఏర్పాటుకానున్న గూగుల్ డేటా సెంటర్లపై కొంతమంది సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని ఎంపీ శ్రీభరత్ కోరారు. విశాఖ భవిష్యత్తుకు డేటా సెంటర్లు కీలకమని, రాజకీయ ప్రయోజనాల కోసం వాటిపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. జీవీఎంసీ ప్రధానకార్యాలయంలో కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డేటా సెంటర్ల ఏర్పాటుతో నగరానికి భవిష్యత్తులో నీటికొరత ఏర్పడుతుందని, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయని, పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందనే పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. పోలవరం ఎడమకాలువ, డీశాలినేషన్ ప్రాజెక్టుల ద్వారా 2,110 ఎంఎల్‌డీ నీరు అదనంగా నగరానికి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రజలు, పరిశ్రమల అవసరాలకు 410 ఎంఎల్‌డీ నీటిని వినియోగిస్తున్నారని, భవిష్యత్తులో పెరిగే జనాభా, డేటా సెంటర్లు, పరిశ్రమలు ఇతర మౌలిక సదుపాయాలకు గరిష్టంగా 1500 ఎంఎల్‌డీ అవసరమన్నారు. ఇంకా 500 ఎంఎల్‌డీకి పైగా నీరు అందుబాటులో ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగంపై కూడా కొందరు విమర్శలు చేస్తున్నారని, వాటిలో వాస్తవం లేదన్నారు. రానున్న పెద్దఎత్తున పునరుత్పాదక విద్యుత్ అందుబాటులోకి వస్తుందన్నారు. డేటా సెంటర్ వల్ల వెయ్యి మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు వచ్చినా, అనుబంధంగా వచ్చే హైటెక్ పరిశ్రమలు, బ్యాంకులు ఇతర సంస్థల ద్వారా వేలసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని, పెట్టుబడులు, ఉపాధి పెరగడం వల్ల రాష్ట్ర ఆర్థికవృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందన్నారు. చెట్లను నరికేస్తున్నారని కొందరు వీడియోలు పోస్ట్‌చేస్తున్నారని, ఒకచోట చెట్లను తొలగిస్తే మరోచోట నాటుతున్నామన్నారు. రాష్ట్రంలో గతంతో పోల్చితే ఇప్పుడు చెట్ల సంఖ్య పెరిగిందన్నారు. డేటా సెంటర్ వల్ల శబ్దాలు పెరిగిపోతాయని చెబుతున్నారని, ఇంట్లో ఏసీ మాదిరిగానే అక్కడ ఏసీల వల్ల శబ్దం వస్తున్నారు. గూగుల్ పేరుతో అదానీడేటా సెంటర్ పెడుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారని, గూగుల్‌డేటా సెంటర్లు ఏర్పాటుచేసినపుడు స్థానికంగా ఉండే అనుభవం కలిగిన సంస్థల సహకారం తీసుకుంటారని, అందులో భాగంగానే అదానీ, ఎయిర్‌టెల్ సంస్థలను భాగస్వాములుగా తీసుకున్నారన్నారు. వీటన్నింటిపైనా ఆరోపణలు చేస్తున్నవారంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారేనని, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను అడ్డుకోవడం, తమ రాష్ట్రాలకు తరలించుపోయేందుకే ఇలా చేస్తున్నా రనే అనుమానం తలెత్తుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడం కూడా ప్రభుత్వానికి శిక్షే అన్నట్టు తయారయ్యారని, మన రాష్ట్రం వద్దనుకుంటే ఇతర రాష్ట్రాలు, దేశాలు డేటా సెంటర్లను తీసుకుపోయేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బీచ్‌లో త్వరలో ఏర్పాటుచేయబోయే బీచ్‌సాక్స్‌లో కేవలం బీర్, వైన్ మాత్రమే అందుబాటు లో ఉంటుందన్నారు. ఒక ఎన్జీవో పర్యావరణ పరిరక్షణకోసం చేపట్టిన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చిని ఆహ్వానిస్తే ఆయన వెళ్లి వారికి ప్రోత్సాహం అందిస్తామని చెబితే, దానిని కొందరు డేటా సెంటర్‌కు సీపీ వ్యతిరేకమంటూ సోషల్ మీడియాలో రీల్స్ చేశారన్నారు. దీనిపై సీపీ ఫిర్యాదు చేయడంతో బాధ్యులపై కేసు నమోదుచేస్తామని స్పష్టం చేశారన్నారు.

# స్కేలర్ ఇంజనీరింగ్ ప్రోగ్రాం తో నైపుణ్యాలకు పదును

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** తోటి విద్యార్థులంతా క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఉద్యోగాలు సాధించి ముందుకు సాగిపోతుంటే, అవకాశం దక్కించుకోలేకపోయిన చాలామంది ఇంజనీరింగ్ విద్యార్థులు తాము వెనుకబడిపోయామనే ఆవేదనకు గురవుతుంటారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బెందు మనోహర్ నాయుడిని కూడా ఇంజనీరింగ్ పూర్తయిన తర్వాత చాలాకాలం పాటు ఆ భావనే వెంటాడింది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) లో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం, కోర్ ఎలక్ట్రానిక్స్ రంగంలోనే ఉద్యోగం సాధించేందుకు మనోహర్ దాదాపు ఏడాది పాటు ప్రయత్నించాడు. ఎన్నిసార్లు ప్రయత్నించినా సరైన అవకాశాలు దొరకలేదు. స్నేహితులు ఉద్యోగాల్లో స్థిరపడటం, ఉన్నత చదువుల కోసం వెళ్లడం చూసి, తన భవిష్యత్తు ఏంటన్న అయోమయంలో అతను పడిపోయాడు. ఎలాగైనా తనకంటూ ఒక కొత్త మార్గాన్ని నిర్దేశించుకోవాలన్న పట్టుదలతో, మనోహర్ టెక్నాలజీ (ఐటీ) రంగంలోని అవకాశాలను అన్వేషించడం ప్రారంభించాడు. కంప్యూటర్ సైన్స్ నేపథ్యం లేకపోయినా అదే రంగంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నాడు. దానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొం



దించుకునేందుకు, 'స్కేలర్' అందిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లో చేరాడు. ఈ మార్పు అతనికి అంత సులువుగా ఏమీ జరగలేదు. కోడింగ్ కాన్సెప్ట్‌లు అతనికి పూర్తిగా కొత్తవి కావడం, దానికితోడు తీవ్రమైన పోటీ ఉండటం అతనికి సవాలుగా మారింది. అయినప్పటికీ మనోహర్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా నిలకడగా శ్రమించాడు. కష్టంగా అనిపించిన రోజుల్లో సైతం కనీసం ఒక్క కోడింగ్ సమస్యనైనా పరిష్కరించేలా నియమం పెట్టుకున్నాడు. ప్రగతిని ఏదో సుదూర లక్ష్యంగా కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకున్నాడు. ఈ ప్రయాణంలో అతని కుటుంబం వెన్నంటి ఉండి నిరంతరం మద్దతునిచ్చింది. నెలల తరబడి చేసిన కఠోర శ్రమకు తగిన ప్రతిఫలం దక్కి, టెక్నాలజీ రంగంలో తన తొలి అవకాశాన్ని అతను అందిపుచ్చుకున్నాడు. నేడు, అతను ప్రముఖ సంస్థ స్విగ్గీ లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్ 1 (ఎస్డిఇ 1) గా పనిచేస్తున్నాడు. ఉద్యోగంలో చేరిన కేవలం 7 నెలల వ్యవధిలోనే అతని వేతనం ఏకంగా 300 శాతానికి పైగా పెరగడం గమనార్హం. మనోహర్‌కు ఈ విజయం కేవలం కెరీర్ ఎదుగుదల మాత్రమే కాదు, అంతకుమించినది. తోటివారంతా ముందుకు సాగుతుంటే తాను వెనుకబడిపోయాననే బాధతో దాదాపు రెండున్నరేళ్లు గడిపిన అతనికి.. పట్టుదల, ఓపిక, ఆత్మీయుల మద్దతు ఉంటే ఎంతటి కష్టతరమైన వైఫల్యాలనైనా నరికొత్త ప్రారంభాలుగా మార్చుకోవచ్చని ఈ విజయం మరోసారి నిరూపించింది.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**భీమునిపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ అండ్ స్వచ్ఛభారత్ వర్కర్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలల నుండి బకాయి పడ్డ జీతాలు వెంటనే ఇవ్వాలని.. ఆనందపురం, పద్మనాభం ఇతర మండలాల్లో అక్రమంగా తొలగించిన కార్మికులు వెంటనే విలువ తీసుకోవాలని, గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్య సేవలందిస్తున్న కార్మికులను పంచాయతీ సెక్రటరీలు వివక్ష చూపించడం తగదని, దళిత వర్గాలకు చెందినటువంటి ఈ కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తు నెలలు తరబడి కార్మికుల జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియచేసారు. జీతాలు రావట్లేదని పంచాయతీ సెక్రటరీల ను అడగగా కార్మికులను విధుల నుండి అక్రమంగా తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆలోచించాలనీ కోరారు. విశాఖ జిల్లాలో ఉన్న ఆనందపురం, పద్మనాభం, భీమిలి, పెందుర్తి మండలాల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ జీతాలు ఇప్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు



ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికుల జీతాలను బ్యాంక్ అకౌంట్ ద్వారా చెల్లించాలని ఈ సందర్భంగా గంటా ను కోరారు. సానుకూలంగా స్పందించిన గంటా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ గౌరవ అధ్యక్షులు పడాల రమణ, అధ్యక్షులు కొండపు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు, సత్యనారాయణ, అప్పలరాజు, చెల్లూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి, రాష్ట్ర నిర్మాణాలకు విశాఖ స్టీల్ వాడాలి

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉత్పత్తుల అమ్మకాలకు యార్డు కోసం అమరావతిలో పదెకరాల భూమి కేటాయించి, రాజధాని అమరావతి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు నాణ్యమైన విశాఖ స్టీల్ ను వినియోగించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఏచూరి భవన్ (పార్టీ జిల్లా కార్యాలయం)లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.కృష్ణారావులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అమరావతి నిర్మాణానికి స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్, జిందాల్ వంటి ప్రయివేటు సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకొనే ప్రయత్నాలు ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు, ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యత కలిగిన విశాఖ స్టీల్ ను రాష్ట్ర ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణాలకు ఉపయోగిస్తే విశాఖ ఉక్కు ఆర్థికంగా లాభపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అనేక ప్రయివేటు సంస్థలకు భూములు కేటాయిస్తోందని, అమరావతిలో విశాఖ ఉక్కు మార్కెట్ యార్డుకు, ఆఫీసు నిర్మాణానికి పది ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. దేశంలో చెన్నయ్, ముంబయి, హైదరాబాద్ తదితర ముఖ్య నగరాల్లో స్టీల్ ప్లాంట్ కు యార్డులు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అమరావతిలో కూడా యార్డు ఉండాల్సిన అవసరముందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ యాజమాన్యంతో ఈ అంశాలకు అనుగుణంగా ఎంఒయు చేసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కులో ఘోర ప్రమాదం జరిగి తొమ్మిది రోజులైందని, ముఖ్యమంత్రి వచ్చి తమను ఆదుకుంటారని బాధితులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## క్యాన్సర్ రోగులకు సాంత్వన



**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర పేదల పెద్దాస్పత్రి కేజీహెచ్ మరో అరుదైన ఘనతను దక్కించుకుంది. ఊపిరితిత్తుల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ నాలుగో దశకు చేరుకున్న బాధితులకు అందించే అత్యంత ఖరీదైన ఇమ్యునోథెరపీని ఉచితంగా అందించేందుకు కేజీహెచ్ ఎంపికైంది. దేశవ్యాప్తంగా 61 మెడికల్ కాలేజీల్లో ఈ చికిత్సపై జరుగుతున్న క్లినికల్ పరిశోధనలకు కేజీహెచ్‌ను ఎంపిక చేయడంతో ఈ ప్రాంతానికి చెందిన రోగులకు అవకాశం దక్కనుంది. రాష్ట్రంలోనే ఈ అవకాశాన్ని దక్కించుకున్న ఏకైక ప్రభుత్వ ఆస్పత్రిగా కేజీహెచ్ నిలిచింది. ఇప్పటివరకు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ నాలుగో దశలో ఉన్న రోగులకు అందిస్తున్న కీమో థెరపీ తోపాటు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా ఏడాది వరకు ఉచితంగా ఇమ్యునోథెరపీ చేయనున్నారు. సాధారణంగా ఇమ్యునోథెరపీ ఒక్కో సైకిల్‌కు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుంది. మూడు వారాలకు ఒకసారి చొప్పున ఏడాదికి 17 థెరపీలను అంటే సుమారు రూ.68 లక్షల విలువైన వైద్యాన్ని రోగులకు ఉచితంగా అందించనున్నారు.

ఊపిరితిత్తుల క్యాన్సర్ బారినపడిన నాలుగో దశకు చేరి న రోగులకు మాత్రమే ఇమ్యునోథెరపీ చేస్తారు. 18 నుం చి 60 ఏళ్లలోపు వయసున్న రోగులు అర్హులు. క్యాన్సర్ మూలం లంగ్‌లో ఉండి ఇతర ఆర్గాన్స్‌కు వెళ్లినప్పటికీ కొన్నిరకాల పరీక్షలు నిర్వహించి ఫిట్‌గా ఉన్న వారికి ఈ థెరపీ చేస్తారు. దీనివల్ల 50 శాతం మందిలో మంచి ఫలితాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. జీవన ప్రమాణాన్ని పెంచేందుకు ఇది దోహదప డుతుందని, మరో 30 నుంచి 40 శాతం మందిలో వ్యాధి తీవ్రత పెరగ దన్నారు. నాలుగో దశలో ఉన్న వారిలో సగం మందికి పైగా రోగులకు మేలు జరుగుతుందంటున్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'ప్రాజెక్ట్ సేఫ్ ఫుడ్' శిక్షణ కార్యక్రమం

### వీధి వ్యాపారులు, అంగన్‌వాడీ వంట మనుషులకు 5 రోజుల పాటు 'ఫాస్టాక్' శిక్షణ

**పాడేరు (అల్లూరి జిల్లా) , జూన్ 16 ( మనం న్యూస్ ) :** నేస్లే ఇండియా నేషనల్ స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్ట్ సేఫ్ ఫుడ్ లో భాగంగా, అల్లూరి జిల్లా ఆహార భద్రతా విభాగం సహకారంతో పాడేరు లోని కాఫీ హౌస్‌లో మంగళవారం నాడు వీధి ఆహార వ్యాపారులకు, అంగన్‌వాడీ వంట మనుషులకు ఐదు రోజుల 'ఫాస్టాక్' శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రోజుకు 100 మంది చొప్పున ఐదు రోజుల పాటు ఈ శిక్షణ అందించనున్నామన్నారు . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసి నాయుడు ,జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఉచిత హైజీన్ కిట్లను, సర్టిఫికేట్లను అందజేశారు.



#### ఆహార భద్రత చట్టాలపై అవగాహన అవసరం

ఈ కార్యక్రమంలో జడ్జి ఆర్. సన్యాసి నాయుడు మాట్లాడుతూ ఆహార భద్రత చట్టాలపై ప్రతి ఒక్క వ్యాపారస్తునికి అవగాహన అవసరమని, ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఆహార భద్రత పై ఫాస్టాక్ శిక్షణ ఎంతో అవసరం. సంతల్లో జరిగే ఆహార కల్తీల పట్ల, ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడేలా ఆహార కల్తీలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుల నమ్మకమే వ్యాపార అభివృద్ధి, అని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పేర్కొన్నారు. అల్లూరి స జిల్లా ప్రముఖ పర్యాటక ప్రాంతం, ఇక్కడి బాంబూ బిర్యానీ, బెంబూ చికెన్, అరకు కాఫీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని పర్యాటకులకు, వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ద్వారా వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత వృద్ధి చేసుకోవచ్చు. ఈ ఫాస్టాక్ సర్టిఫికేషన్ అనేది వినియోగదారులలో నమ్మకాన్ని పెంచేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఫుడ్ తయారీ లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఏఎఫ్‌సీ ఢ డీఓ శ్రీ కల్యాణ చక్రవర్తి అన్నారు. ఆహార భద్రత ప్రమాణాల చట్టం-2006 ప్రకారం నిబంధనలు పాటించని ఆహార వ్యాపారులపై భారీ జరిమానాలు, కఠిన చర్యలు ఉంటాయని, ఈ 5 రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను వ్యాపారులు తమ దైనందిన జీవితంలో అమలు చేస్తూ ఆహార నాణ్యతను, శుభ్రతను పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేస్లే ఇండియా సీనియర్ మేనేజర్ డాక్టర్ వసీం అహ్మద్, నాస్వి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి ఎమ్. సత్యనారాయణ, జిల్లా ఆహార భద్రతాధికారి ముత్యాల గ్రీష్మ పాల్గొన్నారు.





# 'ఇసుజు ఐ కేర్ ప్రీ-మాన్సూన్ సర్వీస్ క్యాంప్' ను ప్రకటించిన ఇసుజు మోటార్స్ ఇండియా

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ఉత్తమ సర్వీస్ మరియు యాజమాన్య అనుభవాన్ని అందించడములో ఇసుజు నిబద్ధతను పునరుద్ఘాటించే ప్రయత్నములో, ఇసుజు మోటార్స్ ఇండియా, తన ఇసుజు డి మాక్స్ పికప్స్ మరియు ఎస్యూవీ శ్రేణి కోసం ఒక దేశవ్యాప్త 'ఇసుజు ఐ కేర్ ప్రీ మాన్సూన్ క్యాంప్' ను నిర్వహించబోతోంది. వినియోగదారులకు దేశవ్యాప్తంగా ఈ ఋతువులో ఇబ్బందులు లేని డ్రైవింగ్ అనుభవము కోసం అద్భుతమైన ప్రయోజనాలను మరియు నివారణాత్మక నిర్వహణ తనిఖీలు అందించడమే ఈ సర్వీస్ క్యాంప్ లక్ష్యం. 'ఇసుజు కేర్' కార్యక్రమం అయిన, ఈ-ప్రీ మాన్సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్?లెట్స్ లో, జూన్ 18 నుంచి 24 వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయములో వినియోగదారులు వారి వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు ఢ ప్రయోజనాలను కూడా అందుకోవచ్చు. క్యాంప్ కు వచ్చే వినియోగదారులు ఉచిత 37 పాయింట్ సమగ్ర తనిఖీ, లేబర్ పై 10 శాతం డిస్కౌంట్, విడిభాగాల పై 5 శాతం డిస్కౌంట్, ల్యూబ్స్ ఢ ఫ్లూయిడ్స్ పై 5 శాతం డిస్కౌంట్, రీటెయిల్ ఆర్?ఎస్?ఏ పై 20 శాతం డిస్కౌంట్, ప్రోకేర్ పై 5 శాతం పొడిగించబడిన వారెంటీ పై 20 శాతం అందించబడుతుంది. కేవలం బి ఎస్ సిక్స్ వాహనాల కొరకు మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు..



## పంట కాలువలు అధ్వానం

**తుమ్మపాల , జూన్ 16 ( మనం న్యూస్ ) :** మరికొద్ది రోజుల్లో శారదా నది గ్రోయిన్ల నుంచి కాలువల ద్వారా పొలాలకు నీరు అందించాల్సి వుంది. కానీ పలు పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టలేదు. పూడికతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి డ్రైనేజీ కాలువలను తలపిస్తున్నాయి. అనకాపల్లి మండదలం తుమ్మపాల వద్ద శారదా నదిపై వున్న గ్రోయిన్ ఆధారంగా చెర్లోపలి కాలువ, నడిమి కాలువ, దీపాల కాలువల కింద మార్టూరు, తుమ్మపాల, శంకరం, రేబాక, ఆవఖండం ప్రాంతంలో సుమారు 4,500 ఎకరాల ఆయకట్టు వుంది. ఈ కాలువలన్నీ తుమ్మపాలలో నివాసాల మధ్య నుంచి వెళు తుంటాయి. దీంతో పంట కాలువలు పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయి. గ్రోయిన్ నుంచి నీటిని విడుదల చేసినప్పటికీ కాలువల్లో ప్రవహించే పరిస్థితి లేదు. ఖరీఫ్ వరి సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెలాఖరు నుంచి వరి నారుమళ్ల పోస్తుంటారు. కానీ పూడిక పేరుకుపోయిన కాలువలను చూసి రైతులు తలలు పట్టుకుంటున్నారు. గతంలో వేసవి కాలంలో కాలువల్లో పూడికలు తీయించే ఇరిగేషన్, పంచాయతీ అధికారులు... ఈసారి ఒక్క అడుగు కూడా పూడిక తీయించలేదు. మరోవైపు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తున్నది. దోమల బెడద కూడా పెరిగిపోయింది. దీంతో కాలువల పక్కన నివాసం వుంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా తుమ్మపాల మెయిన్‌రోడ్డు, గవరపేట వీధి, కొత్తపేట వీధి, కొణతాల దిబ్బ, ఇందిరా కాలనీల్లో ఈ సమస్య అధికంగా వుంది. తుమ్మపాల మీదుగా ప్రవహిస్తున్న పంట కాలువల్లో పూడిక విపరీతంగా పెరిగిపోయింది. ఇరిగేషన్ అధికారులు వీటిని పరిశీలించారా? లేదా? అన్న అనుమానం కలుగుతున్నది. మరికొద్ది రోజుల్లో ఆయకట్టుకు నీటిని విడుదల చేయాల్సి వుంది. ఇంతవరకు పూడిక తొలగించకపోతే కాలువల ద్వారా పొలాలకు నీళ్లు ఎలా వస్తాయి? అధికారులు వెంటనే స్పందించి యంత్రాలతో యుద్ధప్రాతిపదికన పూడికలు తీయించాలి.

## నేడు ఉపమాకలో యోగాంధ్ర

**నక్కపల్లి , జూన్ 16 ( మనం న్యూస్ ) :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం సామూహిక యోగాసనాల ప్రదర్శనకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. తెల్లవారుజామున 5.30 గంటల నుంచి ఏడు గంటల వరకు ప్రోటోకాల్ యోగాసనాలు వుంటాయని అధికారులు చెప్పారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఆయుష్ ఆర్‌డీడీ కె.శ్రీనివాసులు తదితరులు హాజరుకా నున్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు..చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**మధురవాడ , జూన్ 16 ( మనం న్యూస్ ) :** మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిజ జేష్ఠ మాసం శుక్ల పక్షం పాఢ్యమి మంగళవారం సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం అలంకరణ అనంతరం సింధూర అర్చన, నాగవల్లి దళార్చన, నీరాజన మంత్ర పుష్పం మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, శంకర్ స్వామి తదితరులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అదే విధంగా వేసవి కాలం పోయి వర్షా కాలం వచ్చే సమయంలో కూడా ఎండలు మండి పోతున్నా తరుణంలో విశాఖ రామా టాకీస్ సమీపంలో నివాసం ఉంటున్న శంకర్ నాథ్ తరపున తల్లి లక్ష్మి ఆర్థిక సహాయ సహకారాలతో చల్లని మజ్జిగ పంపిణీ నిర్వహించారు, రోడ్ల పై ప్రయాణాలు చేసే వాహన దారులకు, పాదచారులకు ఎండకు ,ఉక్కపోతకు ఉక్కిరి అవుతున్న తరుణంలో వడ దెబ్బ బారీన పడకుండా మజ్జిగతో ఉపశమనం కలిగించారు,ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాలలో శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పొట్నూరి హరికృష్ణ, దుర్గాశి సోంబాబు, పోతిన పైడిరాజు, పిళ్లా పోతరాజు, పిళ్లా రమణ, పోతిన రాంబాబు, అమ్మవారి సేవకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.





# నేడు కూటమి విజయభేరి

**అనకాపల్లి , జూన్ 16 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం నిర్వహించనున్న 'విజయభేరి' సభకు భారీఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 50 మంది నేతలు ఆశీనులయ్యేలా వేదికను నిర్మించారు. ఎండకు, వర్షానికి ఇబ్బంది లేకుండా పార్టీల శ్రేణులు కూర్చోవడానికి భారీ పెండాల్ నిర్మించి, కుర్చీలు వేశారు. మరోవైపు వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధిని, జిల్లాకు వస్తున్న పెట్టుబులు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు రైతులతో వర్చువల్‌గా మాట్లాడేందుకు ఇక్కడ సభాప్రాంగణంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి పార్టీలకు చెందిన జిల్లాస్థాయి నేతలు, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకానున్నారు. డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణను వాహనాల పార్కింగ్‌కు సిద్ధం చేశారు. సభకు హాజరయ్యే వారికి భోజనం, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంజీ), గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మంగళవారం వేదిక ప్రాంగణానికి వచ్చి చర్చించారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు ఎన్టీఆర్ మార్కెట్‌యార్డు నుంచి ర్యాలీ ప్రారంభమవుతుంది. మెయిన్‌రోడ్డు, ఎన్టీఆర్ కూడలి మీదుగా ఎన్టీఆర్ స్టేడియంకు చేరుతుంది.పది గంటలకు సభావేదిక పైనుంచి విజయభేరి మోగించనున్నారు. జీవీఎంసీ ఇన్‌చార్జి జోనల్ కమిషనర్ డి.లక్ష్మీతులసీ ఆధ్వర్యంలో సభా ప్రాంగణమంతా శుభ్రం చేశారు. విజయభేరి సభ సాఫీగా సాగేందుకు పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కాగా ఎంపీ సీఎం రమేశ్ మంగళవారం రాత్రి ఎన్టీఆర్ స్టేడియానికి వచ్చి విజయభేరి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోట్ని బాలాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, తదితరులు వున్నారు.

# బైక్ రేసింగ్‌లపై ఉక్కుపాదం..142 మోడిఫైడ్ సైలెన్సర్లు, హైబీమ్‌లైట్లు ధ్వంసం

**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** వాహనాలకు మోడిఫైడ్ సెలెన్సర్లు, హైబీమ్‌లైట్లు అమర్చుకుని నగరంలో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. 142 మోడిఫైడ్‌సైలెన్సర్లు, హైబీమ్‌లైట్లు, సెల్‌ఫోన్ స్టాండ్‌లను సీపీ శంఖ్‌బ్రతబాగ్చి ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. కమిషనరేట్‌లోని ఏఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీపీ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ ద్విచక్రవాహనాలకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను కాకుండా అధిక శబ్దం వెదజల్లే మోడిఫైడ్‌సైలెన్సర్లను అమర్చడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. వాహనాల నుంచి వచ్చే అధికశబ్దాలతో హృద్రోగులు, వృద్ధులు, చిన్నారులు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. ట్రాఫిక్ పోలీసులు గత ఐదునెలల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 142 మోడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన బైక్‌లను సీజ్ చేశారన్నారు. మోటార్‌వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా కార్లకు అధికకాంతిని వెదజల్లే హైబీమ్‌లైట్లను అమర్చుతున్నారని, దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనచోదకులు గందరగోళానికి గురై ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ నేపథ్యంలో వందల సంఖ్యలో హైబీమ్‌లైట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. కొంతమంది బైక్ హ్యాండిళ్లు, కారు డ్యాష్‌బోర్డులకు సెల్‌ఫోన్‌స్టాండ్‌లు అమర్చుకుని వాటిని చూస్తూ నడుపుతున్నారని, దీనివల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఎండ నుంచి రక్షణ కల్పించే కిట్లను ట్రాఫిక్ పోలీసులకు సీపీ అందజేశారు. వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున రౌండ్ టోపీతోపాటు కళ్లద్దాలు, ఓఆర్ఎస్‌ప్యాకెట్‌లు, ముఖానికి వేడిగాలుల నుంచి రక్షణ కోసం మాస్కులను కిట్‌లో ఉంచామన్నారు. 450 మందికి రూ.6.75లక్షలు విలువైన కిట్‌లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమం

# వెన్నుపోటు, గొడ్డలివేటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**పార్వతీపురం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిందని, ఈ రెండేళ్లల్లో రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రెండు సంవత్సరాల కాలంలో ఊహించని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు సమాంతరంగా అభివృద్ధిని కూడా ముందుకు తీసుకువెళ్తున్నామని వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభ - తల్లికి వందనం కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...జూన్ 12, 2024న తమ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే సమయానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉందని, చంద్రబాబు నాయుడు గారి సీనియారిటీ, కేంద్ర సహకారంతో ప్రస్తుతం కోలుకుంటూ ఆక్సిజన్ తీసుకునే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వ ఆస్తులు సైతం తాకట్టు పెట్టారని విమర్శించారు.దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా, తల్లికి వందనం కింద ఒకే రోజున ఏకంగా ?10,000 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత ప్రభుత్వం అరకొరగా లబ్ధిచేకూర్చితే.. ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా, ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి శభాష్ అనిపించుకుందని ప్రశంసించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే మన్యం జిల్లా, ప్రభుత్వం విద్యా రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వల్ల వరుసగా రెండు సంవత్సరాలు ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గర్వంగా ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల (తోటపల్లి, వంశధార, మడ్డువలస మొదలైనవి) కోసం ?2,500 కోట్లు కేటాయించామని, రాబోయే రెండేళ్లలో వీటిని పూర్తి చేయడానికి స్పష్టమైన టైం టేబుల్ రూపొందించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 'స్త్రీ శక్తి' వంటి పథకాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి మేలు జరుగుతోందని వివరించారు. రహదారుల పునర్నిర్మాణం,ఏనుగుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. గతంలో పార్వతీపురం, మన్యం ప్రాంతాలకు రావాలంటేనే రహదారులు సరిగ్గా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ప్రస్తుత ప్రభుత్వ చొరవతో రోడ్లన్నీ బాగుపడ్డాయని తెలిపారు.



భవిష్యత్తులో ఈ ప్రాంత మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతాన్ని వేధిస్తున్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు డిప్యూటీ సీఎం, సీఎం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, త్వరలోనే దీనికి ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసేదని, అయితే ప్రస్తుతం దేశంలో రాబోయే రెండు సంవత్సరాలకు సరిపడా బియ్యం నిల్వలు ఉండటం వల్ల వారు సేకరించే పరిస్థితి లేదన్నారు. మనం పండించే బియ్యాన్ని రాష్ట్రంలో కొనేవారు లేరని, విదేశాలకు పంపే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వరి కాకుండా లాభసాటిగా ఉండే పామాయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ఒక ఎకరా పామాయిల్ వేస్తే రెండో సంవత్సరం నుండి రూ. 1,50,000 ఆదాయం వస్తుందని, మొక్కలు, నీరు, కరెంట్, గొట్టాలు అన్నీ ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. దీనికి అనుసంధానంగా కొబ్బరి వేస్తే మరో లక్ష రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. యూరియా, డీఏపీలు తక్కువ ధరకు దొరుకుతున్నాయని రైతులు విచ్చలవిడిగా వాడటం వల్ల భూమి కలుషితమైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సహాయ నిధి కోసం వచ్చే అప్లికేషన్లలో 10 లో 9 అప్లికేషన్లు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులవే ఉంటున్నాయని, దీనికి రసాయన ఎరువుల అతివాడకమే కారణమని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎరువుల పంపిణీ కోసం ఒక ప్రత్యేక యాప్ ఏర్పాటు చేశామని, రైతులందరికీ ఎక్కడా యూరియా సమస్య రాకుండా చూసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, దేవాదాయ భూముల రైతుల పేర్లు లేకపోతే వ్యవసాయ శాఖ లేదా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. తద్వారా సమస్యను పరిష్కరించి యాప్ ద్వారానే పారదర్శకంగా ఎరువులు అందిస్తామని, దీనివల్ల ఎరువుల పక్కదారి పట్టడం ఆగుతుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి హామీలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం సృష్టించిన కోర్టు చిక్కులను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చాకచక్యంగా పరిష్కరించి, ఎలాంటి అవినీతి లేకుండా కంప్యూటరైజ్డ్ విధానంలో రికార్డు స్థాయిలో 16,700 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు.ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ రెండు సంవత్సరాల పాలనను విజయవంతంగా పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సమర్థ నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఏర్పడిన ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తోందని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్వతీపురంలో నిర్వహించిన విజయోత్సవ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు.వైసీపీని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన మంత్రి, "గొడ్డలి పార్టీతో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. వెన్నుపోటుకు, గొడ్డలివేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని, సోనియా గాంధీని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఇప్పుడు నీతి వాక్యాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించిన మంత్రి, సంక్లిష్టమైన డీఎస్సీ ప్రక్రియను మంత్రి నారా లోకేశ్ సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేస్తుంటే, జగన్ దానిపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రజా వ్యవస్థలను దెబ్బతీశారని ఆరోపించారు. వైసీపీ ఒక విషవృక్షమని, ఆ పార్టీ తిరిగి తలెత్తకుండా రాజకీయంగా ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లోనే రాష్ట్రానికి రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి : కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్




**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 సందర్భంగా జిల్లాలో నిర్వహించ తలపెట్టిన యోగాంధ్ర వేడుకలను విజయ వంతంగా జరిపించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో పలు థీమాటిక్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ ఇప్పటికే జూన్ 11న నావల్ డాక్‌యార్డ్‌లో మాజీ సైనికులు, రక్షణ సిబ్బంది కోసం యోగా కార్యక్రమం, జూన్ 12న రుషికొండ బీచ్‌లో పర్యాటక యోగా, జూన్ 16న ముడసర్లోవ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో మరో యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని గుర్తు చేశారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధాన కార్యక్రమాన్ని జూన్ 21న ఆర్‌కే బీచ్‌లో కాళీమాత ఆలయం నుంచి విక్టరీ ఎట్ సీ వరకు ఉదయం 6.00 నుంచి 7.00 గంటల మధ్యలో భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు, వేదిక ఇన్‌చార్జ్‌లు వారి బాధ్యతలను పక్కాగా నిర్వర్తించాలని చెప్పారు. సమీకరణ, ప్రచారం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత, వైద్య సేవలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత శాఖలకు సూచించారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో జిల్లావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, ఇన్చార్జి డీఆర్వో టి. గోవిందు, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు  పాల్గొన్నారు.

WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# జననేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**తాడేపల్లిగూడెం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** జనహృదయనేత వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిశారు. తాడేపల్లిగూడెం నివాసంలో మంగళవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్ కలసి జగన్మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకలాపాలు, రాజకీయ అంశాల పట్ల కాసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా దక్షిణ నియోజకవర్గ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని వాసుపల్లి జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు.

# ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవాలు



**నర్సీపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయిన సందర్భంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.నర్సీపట్నం ధర్మసాగరం స్టార్ హోమ్స్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా  తెలుగుదేశం పార్టీ నాయకులు చింతకాయల రాజేష్ మాట్లడుతు  ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రం ఈ రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మరో మూడేళ్లలో రాష్ట్రం స్వర్ణ పథంలో నడుస్తుందని ఆయన ఈ సందర్భంగా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరేళ్లుగా తప్పించుకుంటున్న గంజాయి నిందితుడి అరెస్ట్




**విశాఖపట్నం , జూన్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం వన్ టౌన్ లో 2021లో గాంజా కేసులో ముద్దాయి జగన్నాథం ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టుకి చెందిన జగన్నాథం సుమారుగా గత ఐదారు సంవత్సరాల నుంచి కూడా తప్పించుకుని తిరుగుతున్నాడు. నిఘా పెట్టిన పోలీసులు ఎట్టకేలకు సోమవారం అరెస్టు చేసి జరిగింది కోర్టులో ప్రొడ్యూన్ చేశారు.చాలా కాలంగా తప్పించుకుని తిరుగుతు న్నప్పటికీ కూడాను చాక్చక్యంగా వ్యవహరించి ఈ ముద్దాయిని పట్టుకొని జైలుకు పంపించడం జరుగుతుంది. గాంజాయ్ కేసులో ముద్దాయిలుగా ఉన్నవాళ్లు ఎప్పటికీ తప్పించుకోలేరు అలాగే ఏ విధంగానైనా సరే వాళ్ళని  చట్ట పరంగా శిక్షించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు